పాఠశాలల్లో మరమ్మతులను పూర్తిచేయాలి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 : అమ్మ ఆదర్శ పాఠశాల్లో కొనసాగుతున్న మరమ్మతులను సకాలంలో పూర్తిచేయాలని డీపీవో చక్రవర్తి తరుణ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా లేబర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీడీవో రవీందర్‌తో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో మరమ్మతులు, తాగునీరు, పారిశుద్ధ్యంపై సమీక్షించారు. సమావేశంలో ఎంఈవో, పీఆర్ ఏఈ శ్రీధర్, అన్ని గ్రామాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు రైతులకు అవగాహన

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 : మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో రైతులకు నేడు (మంగళవారం) హైదరాబాద్ శాస్త్రవేత్తలతో ఆన్‌లైన్ ద్వారా అవగాహన కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయాధికారి రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంటలో వెద జల్లే పద్ధతితోపాటు మామిడి సాగుపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఉదయం 9.30 గంటలకు వచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోలింగ్‌స్టేషన్లను సిద్ధం చేయాలి

ధర్పల్లి, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్‌స్టేషన్లను సిద్ధం చేసి, సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో పోలింగ్‌స్టేషన్ల ఏర్పాట్లను ఇప్పటినుంచే సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని, ఏప్రిల్ నుంచి ఉపాధి కూలీలకు రూ.300 అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీవో రాజేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే 'ఉపాధిహామీ'ని కాపాడుకుందాం

సిరికొండ, ఏప్రిల్ 22 : పోరాటాలతోనే ఉపాధిహామీ పనిని కాపాడుకుందామని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయకార్యదర్శి రమేశ్ అన్నారు. మండలంలోని తాళ్లరామడుగులో ఉపాధిహామీ కూలీలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. నాయకులు కిశోర్, దామోదర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

వర్ని, ఏప్రిల్ 22 : మండలంలోని శ్రీనగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సుమారు 259 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ వేమూరి లక్ష్మి, క్యాన్సర్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ అరుణ, జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాధవి, ప్రభుదాస్, వర్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొరబాబు, కార్యదర్శి అతిమెల నగేశ్, సభ్యులు సాయిబాబా, మేక వీర్రాజు, విఠల్, ఠాగూర్, కూనంనేని కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Gyni Rajanna** S/o Gyni Lachanna, Aged 40 Yrs, Occ:Business, R/o H.No.6-64, Tirmanpally (V) Nizamabad (M&Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Open Place bearing G.P.H.No.6-65 situated at Tirmanpally Village, Mandal and District Nizamabad, admeasuring total area 658.09 Sq.Yds or say 550.22 Sq.Mtrs within the limits of Gram Panchayat Tirmanpally village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Sale No.4350/2021 Dtd.01.03.2021 SRO Nizamabad rural]

Bounded by (Within one boundary) North: Open Place of Gaini Sailu,**South:** Open Place of Gaini Raju,**East :** G.P.Road,**West:** Land of Induri Chitty

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Mohammad Abdul Haleem** S/o Mohd. Abdul Saleem, Occ:Business, R/o H.No.1-36, Babapur (V) Bheemgal (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Mohammad Abdul Adnan Shoaib.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the Open Plot No.5 (Out of 3 Plots) lies in Sy No.559 & 560 admeasuring 2187.50 Sq.fts equal to 243.05 Sq.Yds situated at Bheemgal town of Bheemgal Mandal, Nizamabad (Dist), within the limits of Municipality Bheemgal, under the registration Sub Dist Bheemgal, Regn. Dist Nizamabad

Bounded as below:North: House of Lal Mohammed,**South:** 24-0" wide Road **East :** Plot No.6,**West:** Plot No.4

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad.Cell:98480 94409

గోవూర్‌లో మరిగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

- **పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి**

ఎమ్మెల్యే పోచారానికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మోస్రా (చందూర్), ఏప్రిల్ 22 : మోస్రా మండలంలోని గోవూర్‌లో మరిగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షల మంజూరుతో ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకున్నదని కమిటీ సభ్యులు పోచారానికి కృతజ్ఞతలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి సైతం కార్యక్రమానికి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుత్ప విజయభాస్కర్‌రెడ్డి, పిట్ల కృష్ణ మహరాజ్, ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, వైస్ ఎంపీపీ కత్తి శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం చందూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయాన్ని పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. హనుమాన్ మాలధారులతో మాట్లాడారు. లక్ష్మాపూర్‌లో మాజీ సర్పంచ్ బొడ్డోళ్ల సత్యనారాయణ సోదరుడి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

జిల్లాకేంద్రంలో కత్తిపోట్ల కలకలం

వినాయక్‌నగర్, ఏప్రిల్ 22 : నగర శివారులోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. అర్సపల్లి చౌరస్తాలోని పోలీస్ అవుట్ పోస్ట్ వద్ద నిలబడి ఉన్న ఓ యువకుడిపై అందరూ చూస్తుండగానే మరో యువకుడి కత్తితో దాడిచేశాడు. ఒక్కసారిగా కత్తితో దాడి చేయగా.. చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళనకు గురయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్యం మత్తులో ఉన్న అక్రమ్ అనే యువకుడు ఫిరోజ్‌ఖాన్ అనే యువకుడిపై కత్తితో దాడి చేశారు. ఫిరోజ్ ఖాన్ మెడ భాగంలో తెగి రక్తస్రావమయ్యింది. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఓ కానిస్టేబుల్ దాడికి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నాడు. గాయపడిన ఫిరోజ్‌ఖాన్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే వీరి మధ్య పాతకక్షలు ఉన్నాయని, మద్యం మత్తులో కత్తితో దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిసింది.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి

- **ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా వైద్యుల పిలుపు**

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యులు

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 22 : ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ దామోదర్‌రావు, డాక్టర్ శ్రీశైలం అన్నారు. జిల్లాకేంద్రంలోని డాక్టర్ కమ్యూనిటీ ప్రాంగణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. భూమి, ప్రకృతి, పర్యావరణ సంరక్షణ గురించి వైద్యులు వివరించారు. ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని అంతంచేయాలనే లక్ష్యంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం రెండు కిలోమీటర్ల వాకింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు జీవన్‌రావు, నాగమోహన్, రాఘవేందర్, చంద్రశేఖర్‌రెడ్డి, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

25న మండల సర్వసభ్య సమావేశం

ఇందల్వాయి, ఏప్రిల్ 22 : మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 25వ తేదీన ఎంపీపీ రమేశ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అధికారులు సమావేశానికి పూర్తి వివరాలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

పోచారంపై అవినీతి ఆరోపణలను సహించేది లేదు

- **బీఆర్ఎస్ వర్ని మండల నాయకులు**

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ని, ఏప్రిల్ 22 : మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిపై అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్ని మండల నాయకులు అన్నారు. మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు కల్లాలి గిరి ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రవీందర్ అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు చేపడితే, అందులో అవినీతికి పాల్పడ్డాడని నిరాధార ఆరోపణలు చేయడం అవివేకమమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెలగపూడి గోపాల్, రంజ్యా నాయక్, నామాల సాయిబాబా, పండరి, సరిచంద్, కరీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ సందర్భంగా పోలీసుల అత్యుత్సాహం

- **పలు చోట్ల యూటర్న్ క్లోజ్ చేసిన వైనం**
- **ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు**

వినాయక్‌నగర్, ఏప్రిల్ 22 : జిల్లాకేంద్రంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సభ సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం కనబర్చారు. పలు చోట్ల ఎలాంటి ముందస్తు సూచనలు చేయకుండా యూటర్న్ దారులను మూసివేయడం ద్వారా ఆ రోడ్డు గుండా వచ్చిన వాహనదారులు ఎండలో తిరిగి వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. నగరంలోని ప్రధానకూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో వాహనాలు నిలిచిపోయాయి. మెట్‌పల్లి, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, భీంగల్, ఆర్మూర్, బాల్కొండ నుంచి సీఎం సభకు వచ్చిన వారి వాహనాల కోసం కంఠేశ్వర్ వద్ద పార్కింగ్ పాయింట్ ఏర్పాటుచేశారు. వారు తమ వాహనాలను పార్కింగ్ జోన్‌లో నిలిపి, మండుటెండలో సీఎం సభ నిర్వహించిన పాత కలెక్టరేట్ వరకు కాలినడకన వస్తూ ఇబ్బందులు పడుతూ కనిపించారు. కొంతమంది అంతదూరం వరకు నడవలేక ఆటోలను ఆశ్రయించారు.

ధాన్యం లారీ బోల్తా

బోల్తాపడిన ధాన్యం లారీ

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 : మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తాపడింది. సిరికొండ మండలం నుంచి నిజామాబాద్‌లోని ఓ రైస్‌మిల్‌కు సోమవారం సాయంత్రం అధిక లోడ్‌తో వెళ్తుండగా డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ ఎదురుగా ధాన్యం సంచులు ఓ వైపు వంగిపోవడంతో బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని, డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారని స్థానికులు తెలిపారు.

నేడు హనుమాన్ జయంతి

- **ముస్తాబైన ఆలయాలు**

సుభాష్‌నగర్, ఏప్రిల్ 22 : హనుమాన్ జయంతిని మంగళవారం నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలను వేడుకలను ముస్తాబు చేశారు. నగరంలోని ప్రముఖ హనుమాన్ ఆలయాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు.

హనుమాన్ విజయయాత్ర

వీహెచ్‌పీ, బజరంగ్ దళ్, హిందూవాహిని తదితర హిందూ సంస్థల ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్రను చేపట్టనున్నట్లు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. జిల్లాకేంద్రంలోని నీలకంఠేశ్వరాలయం వద్ద ఉదయం 9.30 గంటలకు శోభాయాత్ర ప్రారంభమై.. సాయంత్రం 6.30 గంటల వరకు ఆర్ఆర్ చౌరస్తాకు చేరుకోనుందని పేర్కొన్నారు. అక్కడ బహిరంగ సభ ఉంటుందని, భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

నగరంలో నేడు ట్రాఫిక్ మళ్లింపు

- **హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా..**

వినాయక్‌నగర్, ఏప్రిల్ 22 : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించే శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టనున్నట్లు సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంఠేశ్వర్ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై జడ్పీ చౌరస్తా, హమాల్‌వాడి, శివాజీచౌక్, రైల్వేగేట్, గోదాం రోడ్డు, దేవీరోడ్డు, గాంధీచౌక్, పెద్దబజార్ మీదుగా న్యాల్‌కల్ రోడ్ చౌరస్తా వరకు సాగుతుందని వివరించారు. శోభాయాత్రకు భారీ బందోబస్తు చేపడుతామని, మొత్తం 1200 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొననున్నట్లు సీపీ తెలిపారు.

- హైదరాబాద్ నుంచి వచ్చి, వెళ్లే వాహనాలు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్, ధర్నాచౌక్, కంఠేశ్వర్ బైపాస్ నుంచి మాధవనగర్ బైపాస్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- బోధన్ నుంచి వచ్చి వెళ్లే వాహనాలు అర్సపల్లి రైల్వేగేట్, నూతన కలెక్టరేట్, కంఠేశ్వర్ బైపాస్, నీలకంఠేశ్వరాలయం, జిల్లా కోర్టు సర్కిల్, తిలక్‌గార్డెన్ చౌరస్తా, రైల్వేస్టేషన్ ముందు నుంచి బస్టాండ్‌కు చేరుకోవాల్సి ఉంటుంది.
- బాన్సువాడ నుంచి వచ్చి పోయే వాహనాలు వర్ని రోడ్డు చౌరస్తా, న్యాల్‌కల్ రోడ్డు చౌరస్తా నుంచి పూలాంగ్ సర్కిల్, కోర్టు చౌరస్తా, రైల్వేస్టేషన్ ముందు నుంచి బస్టాండ్‌కు వెళ్లాల్సి ఉంటుంది.
- ఆర్మూర్ నుంపచి వచ్చి పోయే వాహనాలు కంఠేశ్వర్ బైపాస్, నీలకంఠేశ్వరాలయం ముందు నుంచి ధర్నాచౌక్, కోర్టు చౌరస్తా, తిలక్‌గార్డెన్, రైల్వేస్టేషన్ ఎదుట నుంచి బస్టాండ్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ట్రాఫిక్ ఆంక్షలు ఉదయం నుంచి రాత్రి వరకు ఉంటాయని, వాహనదారులు పోలీసులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

కొనసాగుతున్న బీఎడ్ పరీక్షలు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 22 : టీయూ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. నాలుగో రోజు బుధవారం 865 మంది విద్యార్థులకు 826 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తెలిపారు.

నేడు అంబంలో కుస్తీపోటీలు

రుద్రూర్, ఏప్రిల్ 22 : మండలంలోని అంబం గ్రామంలో మంగళవారం కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు వీడీసీ అధ్యక్షుడు శానం పోశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది వీడీసీ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహిస్తామని తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నదానం కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

24 గంటల శ్రీరామనామ పారాయణం

రుద్రూర్, ఏప్రిల్ 22 : మండలంలోని అంబం గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద భక్తులు 24 గంటలపాటు శ్రీరామ నామ పారాయణం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు పారాయణం నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కుర్లెపు గంగాధర్, మంత్రి లక్ష్మణ్, వడ్ల సాయిబాబా, ఇందూర్ భూషణ్, ఆసం సాయిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

- **కారు గుర్తుకు ఓటు వేయాలి**
- **మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి**

కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్22: కాంగ్రెస్ పార్టీని రైతులు నమ్మవద్దని, రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత దాటవేత ధోరణితో రైతులను గోస పెడుతున్నారని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల ప్రదేశంలో కూలీలతో మాట్లాడారు. కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మండు వేసవిలోనూ చెరువులు ముత్తడి పోశాయని, కాంగ్రెస్ పాలనలో చుక్కనీరూ లేక వెలవెలబోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారీటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

నవీపేట/రెంజల్, ఏప్రిల్ 22: కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఆర్.లావణ్య వడదెబ్బతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఆడెపు అంజలి అత్త కిష్టబాయి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి ఫాతిమా పరామర్శించి ఓదార్చారు. ఆర్.లావణ్య కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని త్వరలో మాజీ ఎమ్మెల్యే షకీల్ పరామర్శించి పార్టీ పరంగా ఆదుకుంటారని లావణ్య భర్త రాజశేఖర్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు పోశెట్టి, బి.సూరిబాబు, మల్లేశ్, శ్రీకాంత్, జనార్దన్, జావిద్, అప్సర్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

రెంజల్, ఏప్రిల్ 22: వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా అన్నారు. రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో నబాజ్‌బేగ్ అనే పదోతరగతి విద్యార్థి ఇటీవల గోదావరినదిలో మునిగి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఆమె వెంట ఎంపీటీసీ అసద్‌బేగ్, మోసిన్‌బేగ్ తదితరులు ఉన్నారు.

ఎరువులను పీవోఎస్ ద్వారానే విక్రయించాలి

రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

బాల్కొండ, ఏప్రిల్ 22: మండలంలోని జలాల్‌పూర్ సొసైటీ గోడౌన్‌ను సోమవారం జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించి మాట్లాడారు. ఎరువులను పీవోఎస్ మిషన్ ద్వారానే రైతులకు విక్రయించాలని, ఎప్పటికప్పుడు అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్లను ఆదేశించారు. సంబంధిత స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఇత్వార్‌పేట్‌లో నువ్వు పంటను పరిశీలించారు. సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేందాన్ని పరిశీలించారు. కొనుగోళ్ల వివరాలను సొసైటీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగ్‌లు, కూలీలు, లారీలను సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ మల్లయ్య, ఏఈవో నిహారిక, సొసైటీ కార్యదర్శి మొహీద్‌పాషా పాల్గొన్నారు.

పసుపు రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయండి..

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 22: పసుపు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని రైతు జేఏసీ కన్వీనర్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. పసుపు రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డుపై ప్రకటన చేసిందని, కానీ ఇప్పటి వరకు ఎక్కడ ఏర్పాటు చేస్తారనే విషయంపై అయోమయం నెలకొందని పేర్కొన్నారు.

మినీ ట్యాంక్ బండ్‌గా గుండ్ల చెరువు ..

పట్టణంలోని గుండ్ల చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్22: రానున్న రోజుల్లో పట్టణంలోని గుండ్ల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గుండ్ల చెరువును సోమవారం ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. చెరువు వద్ద పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

వీల్‌చైర్ వితరణ

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్22: పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో వీల్‌చైర్‌ను అధ్యక్షుడు గోపికృష్ణ సోమవారం వితరణ చేశారు. గోపీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్న ప్రైవేటు అధ్యాపకుడు భూమేశ్వర్‌కు ఆయన శిష్యుడు గిరిరాజ్ కళాశాల అధ్యపకుడు వివేకనంద్ రూ.12 వేల విలువైన వీల్‌చైర్‌ను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో నాయకుడు తులసి పట్వారి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కుప్పను ఢీకొన్న బైక్.. ఒకరు మృతి

నవీపేట, ఏప్రిల్ 22: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద బాసర రోడ్డుపై సోమవారం రాత్రి ధాన్యం కుప్పను ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని నాగేపూర్ గ్రామానికి చెందిన తాపీ మేస